విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 05, మే - 2024 4 పేజీలు



సాగర గ్రామాల్లో ఆనం సుడిగాలి ప్రచారం

విశాలాంధ్ర-అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలంలో పలు గ్రామాలలో శనివారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సుడిగాలి ఎన్నికల ప్రచారం చేపట్టారు. స్థానిక మండలంలోని గ్రామాలలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణరెడ్డిని ఘన స్వాగతం పలికారు. స్థానిక మండలంలోని గోవిందమ్మపల్లి, పాతాళ్ళపల్లి ముస్తాపురం, మంచాలపల్లి, వరికుంటపాడు, ఉప్పలపాడు, కమ్మవారి పల్లి, పీకే పాడు, సోమశిల, సంజీవ్ నగర్, వెంగంపల్లి,ఆమని చిరివెళ్ల గ్రామాలలో పర్యటిస్తూ,మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ గురించి వివరిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, నెల్లూరు జిల్లా ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మునగపాటి సునీతమ్మ, మాజీ డిసిసిబి చైర్మన్ ధనుంజయ రెడ్డి, తాళ్ళూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రా రెడ్డి,బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, రాకేష్ రెడ్డి,జనసేన నాయకులు,పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పతనం సింహపురి నుంచే ఆరంభం

ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉద్యమాల పురిటి గడ్డసింహపురి గర్జనతోనే జగన్ పతనం మొదల య్యిందని, జగన్ అరాచకాలపై మొట్ట మొదట గళమెత్తింది నెల్లూరు జిల్లానేనని టిడిపిఅధినేత,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో కలిసి ఆయన శుక్రవారం రాత్రి నెల్లూరుకు విచ్చేశారు. దర్గామిట్ట కేవిఆర్ పెట్రోల్ బంకు సెంటర్ నుండి నర్తకి సెం టర్ వరకూ ఇరువురు నేతలు రోడ్ షో నిర్వ హించారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థులు పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ర్యాలీ అనంతరం నర్తకి సెంటర్ ప్రజాగళం సభను నిర్వహించారు.నీ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్ అరాచ కాలపై మొట్ట మొదట తిరగబడింది నెల్లూరు జిల్లానేనని గుర్తు చేశారు. నెల్లూరు స్ఫూర్తిని రాష్ట్రం మొత్తం తీసుకుందని పేర్కొన్నారు.నెల్లూరు, చెన్నైను అనుసంధానం చేస్తూ సీటీని అభివృద్ధి చేస్తానన్నారు. నెల్లూరునుఅద్భుతమైనసీటీగా తీర్చి దిద్దుతామని, అదికారంలోకి రాగానేటిడ్కో ఇళ్లనులబ్ధిదారులకు అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.
5వేల కోట్లతో నెల్లూరులో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడితే వైసీపి ప్రభుత్వం

2

చంద్రబాబు పేరు చెబితే పేదవాడికి ఒక్క పథకం గుర్తుకొస్తుందా?

నెల్లూరు బహిరంగ సభలో సీఎం జగన్

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: చంద్రబాబుఏనాడైన పేదల ఖాతాల్లోకి ఒక్క రూపాయి వేశాడా? కానీ మీజగన్ 130 సార్లు బటన్ నొక్కి రూ.2. 70 లక్షల కోట్లునేరుగా అందించాడు. ఇదే డబ్బు చంద్రబాబు హయంలోఎవరి జేబులోకి వెళ్లింది, అందులో చంద్రబాబుకు ఎంత? దత్త పుత్రుడికి ఎంత? ఎల్లో మిడియాకు ఎంత? పోయింది అని మీరందరు టీడీపీని నిలదీయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరులో జరిగిన బహిరంగ సభలో పిలుపు నిచ్చారు.. నేను భూములు ఇచ్చేవాడే కానీ లాక్కునేవాడు కాదు,చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మకండి. చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పరంగా తెలుసా దీని అర్థం అన్నారు. భూములు మీద సంపూర్ణ హక్కులు రైతులకు ఉండేలా చేసిన చట్టంపేరే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అన్నారు. రాబోయే రోజుల్లో ఈ చట్టం గొప్ప సంస్కరణ అవుతుందని తెలిపారు. ఈరోజుల్లో భూవివాదాలు పెరిగి రైతన్న కోర్టులు చుట్టు,అధికారులు చుట్టు తిరాగాల్సి వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఏ రైతన్న ఇబ్బంది పడకుండా ఉండేందుకు వారికి సంపూర్ణ హక్కులు కల్పిస్తు, భూవివాదం ఉంటే ప్రభుత్వమే గ్యారెంటీ ఇస్తు వివాదం లేకుండా చేసే సంస్కరణ తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎటువంటి వివాదం లేని టైటిల్ ప్రతి ఒక్కరికి ఇవ్వాలనేలక్ష్యం మాది అన్నారు. ఇది జరగాలంటే రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత సర్వే చేస్తున్నామని, వివాదాలన్నితొలగిపోయేలా వ్యవస్థలను తీసుకువస్తున్నాడు మీ జగన్ అని అన్నారు. ఇది పూర్తి అయితే ప్రతి రైతన్న దగ్గర పూర్తి హక్కులతో భూ పత్రాలు ఉంటాయన్నారు. ఆతర్వాత ల్యాండ్టైటిలింగ్ యాక్ట్ తీసువస్తామని వివరించారు. అప్పుడు భూవివాదాలు కనుక వస్తే ప్రభు త్వంగ్యారెంటీ ఉంటుందని జగన్ వివరించారు. ఈ వాస్తవ విషయాలు ప్రజలకు చెప్పకుండా చంద్ర బాబు, వారి కూటమి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి కనుక ఈ మోసపూరిత మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. కనుక నెల్లూరు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ లను గెలిపించి నెల్లూరు అభివృద్ధికి దోహదపడాలని జగన్మోహన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి, నెల్లూరు నగర మేయర్ స్రవంతి, నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి లతోపాటు కార్పొరేటర్లు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

నెల్లూరులో జగన్ సభ అట్టర్ ఫ్లాప్

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి ఎద్దేవా

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: జగన్మోహన్ రెడ్డి నెల్లూరులో చేపట్టిన ప్రచార సభలకు జనాలు లేక అట్టర్ ఫ్లాప్ అయిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు.. జగన్ గాంధీ బొమ్మకు చేరుకోగానే.. జనాలు పెద్ద ఎత్తున వెనక్కి వెళ్లిపోయారని.. అదే వైసీపీ పతనానికి ఉదాహరణ అని ఆయన వ్యాకనించారు.. ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కోటంరెడ్డి.. నారాయణ్ణి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. సందర్భంగా అయన మాట్లాడుతూజగన్ పై, విజయ సాయి రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.విజయసాయ్ రెడ్డిని జిల్లా ప్రజలు ఒప్పుకోవడం లేదని.. ఆయనకి భారీ ఓటమి తప్పదన్నారు.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అయన ధీమా వ్యక్తం చేశారు.. చంద్రబాబు పవన్ కళ్యాణ్ సభలకు జనాలు తండోపతండాలుగా వస్తున్నారని.జగన్ సభ కి డబ్బులు ఇచ్చినా రావడం లేదని ఏద్దేవా చేశారు.. కూటమి మేనిఫెస్టో పై ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో గొడ్డట్టి నాగేంద్ర, రేఖబాబు, ఆవుల శ్రీనివాసులు, దయాకర్, శేఖర్, కిరణ్ కుమార్, ప్రభాకర్ నాయుడు, చికోలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వమే

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని పాజర్ల, పరకొండపాడు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో నియోజవర్గ టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఆయా గ్రామాల్లో సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తూ, రాబోయే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అన్ని వాటన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నాగేశ్వరరావు.. టిడిపి కూటమి మేనిఫెస్టో అమలైతే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయి. మహిళలు, యువత, రైతులకు మేలు జరుగుతుంది. రాష్ట్ర మళ్ళీ అభివృద్ధి పథంలోకి నడుస్తుంది. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించండి - నాగేశ్వరరావు వైసిపి నేతలు మళ్లీ మోసం చేయటానికి మీ ముందుకు వస్తున్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సంపూర్ణ మధ్యపాన నిషేధం, మెగా జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు లాంటి హామీలు ఎందుకు అమలు చేయలేదో వారిని నిలదీయండి. వాళ్ల దోపిడీ గురించి కూడా అడగండి - నాగేశ్వరరావు ఈసారి ఎన్ని కలు చాలా కీలకం. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి. బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి - నాగేశ్వరరావు రెండు గ్రామాల్లో నాగేశ్వరరావుకు స్థానికులు ఆత్మీయ స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా తన్నీరు ఆదిశేషయ్య, అత్యాల యేసురత్నం, కాకు రమేష్ గంగోలు లక్ష్మయ్య తదితరులు నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో...నాయకులు ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, సోమయ్య, మేకల మాలాద్రి, ఉమ్మనేని సుబ్బారావు, రావుల ఆదిశేషయ్య, అల్లం సుమతి, చెరుకూరి లక్ష్మయ్య, తానికొండ వెంకటేశ్వర్లు, రావుల సుబ్బానాయుడు, గంగోలు లక్ష్మయ్య, వేణు, తిలక మహేష్, సాదు హరినాథ్, మల్లెల సూర్యం, పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి ఎక్కడ...లక్షల కోట్లు ఏమయ్యాయి..!

విశాలాంధ్ర-జలదంకి : వైసీపీ పాలనలో అభివృద్ధి ఎక్కడ జరిగిందంటూ ఉదయగిరి నియోజకవర్గ ఎన్డీయే అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రశ్నించారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో జగన్ రెడ్డి పాలనలో లక్షల కోట్లు ఏమ య్యాయన్నారు. సంపద సృష్టించడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. రాజధాని నిర్మాణం జరగలేదు, రాష్ట్రంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు, నిరుద్యోగ సమస్య ఎక్కడ చూసినా ఉందన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని, ప్రభుత్వం రావడంతోనే ప్రత్యేక డీఎస్సీ తో పాటు 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు సిద్ధం చేశారు అన్నారు. తాను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు, ఉదయగిరి నియోజకవర్గంలో పర్యాటక రంగానికి అవకాశాలు ఉన్నాయని, పర్యాటక రంగం అభివృద్ధితో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రతి 50 ఇళ్లకు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. ఆడపడుచులకు అండగా ఉంటానని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో రూపొందించారన్నారు. శనివారం జలదంకి మండలంలోని గోపన పాలెం, టంకం వారి పాలెం, నెహ్రూనగర్ కాలనీ, అప్పారావు తోట, కర్కొలువారి పాలెం, జలదంకి కమ్మ పాలెం, చామదలలో పల్లె పల్లెకు కాకర్ల అనే కార్యక్రమంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానంటూ ప్రజలను అభ్యర్థించారు. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో కాకర్లకు అక్కడి నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు కాకర్లకు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గోచిపాతల వెంకటరమణయ్య, నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, చేవూరు జనార్దన్ రెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ ఎంపిటిసి పొంకు మాల్యాద్రి, మాజీ సర్పంచ్ రామయ్య,

2

జగన్ పతనం సింహపురి నుంచే ఆరంభం

(మొదటి పేజీ తరువాయి)

దాన్ని చిధ్రం చేసిందన్నారు. బారా షహీద్ దర్గాను తానే అభివృద్ధి చేశానని చంద్రబాబు గుర్తు చేశారు. నారా యణ నెల్లూరులో ఏసి బస్ షెల్టర్లను ఏర్పాటు చేస్తే వైసీపి అరాచక శక్తులు వాటిని మూసివేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీఅధికారంలోకి రాగానే నెల్లూరుజిల్లాలో నిలిచి పోయిన అభివృద్ధి పనులన్నీ తిరిగి చేపడతామని చంద్రబాబు స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నా తల్లి అంజనీదేవి సొంత ఊరు నెల్లూరు నా తండ్రి సుదీర్ఘ కాలం నెల్లూరులోనే కానిస్టేబుల్‌గా పనిచేశారు.నేను నెల్లూరులోనే పెరిగా ఇక్కడే చదువుకున్నాను. అమ్మమ్మతో నెల్లూరులోనే చిన్నతనం అంతా గడిచిం దన్నారు. తాను ప్రాధమిక విద్యాభ్యాసం చేసింది దర్గామిట్టలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లు,విఆర్ కాలేజీలో చదివానన్నారు. ట్రంకురోడ్డు, ఫత్తేఖాన్ పేట, సంతపేట, రంగనాయకుల పేటలో చిన్న ప్పుడు ఎప్పుడూ చక్కర్లు తిరిగే వాడిని. నియంత జగన్‌ను ఎదిరించేంత ధైర్యం నెల్లూరు నుండే తనకు వచ్చిందన్నారు. కమ్యూనిస్టు నేత, పుచ్చ లపల్లి సుందరయ్యే నాకు స్పూర్తి అని స్పష్టం చేశారు.నెల్లూరు ఎంపిగావేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరుసిటీ,రూరల్ అసెంబ్లీ స్థానాల నుండి నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారు.

వైసిపి పాలనలో అభివృద్ధి ఎక్కడ...లక్షల కోట్లు ఏమయ్యాయి..!

(మొదటి పేజీ తరువాయి)

తమ్మినేని మహేశ్వరరావు, ఎల్లారగ్రహారం నాయకులు కొర్రపాటి రామారావు, గోసు మాల్యాద్రి, జలదంకి మాజీ సొసైటీ అధ్యక్షులు గ్రంధి రాజగోపాల్ గుప్త, తల్లపనేని మధుసూదన్ నాయుడు, మునగాల తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి,గొట్టిపాటి ప్రసాద్ నాయుడు,కొల్లా రాధాకృష్ణ ,గంట అశోక్, కుంకు వెంకటేశ్వర్లు, ప్రతాప్, నల్లమోతు చెంచు నాయుడు, మాగంటి యానాదులు, గాలం దర్గాబాబు ,బిజెపి నాయకులు వద్దే శ్రీనాథ్ రెడ్డి ,రాకేష్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, తోట మురళి, టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా అభ్యర్థులకు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు , జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు 117- నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గం - తేది.25.04.2024 నాటికి సమీకృత ఓటర్ల జాబితాను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజక వర్గం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు అందజేశారు. స్థానిక కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ విభాగంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై ఫైనల్ ఓటర్ల జాబితాను ఆర్.ఓ నుంచి అందుకున్నారు. ఇతర గుర్తింపు పొందని రాజకీయ పార్టీల, ఇండిపెండెంట్ల అభ్యర్థులు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ నుంచి లేదా తగు రుసుమును చలానా ద్వారా చెల్లించి జాబితాను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి పొందగలరని రిటర్నింగ్ అధికారి తెలియచేసారు.

టీడీపీ కూటమికే మా మద్దతు : సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సార్వత్రికఎన్నికల్లోటిడిపికూటమిఅభ్యర్థులకు సీమాంధ్రఎమ్మార్పీఎస్ పూర్తిమద్దతు ప్రకటిస్తుందనిఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగప్రకటించారు. నెల్లూరునగరంలోమహేశ్వరిపరమేశ్వరికళ్యాణమండపంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమావేశంను అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ టిడిపిఅధినేత చంద్రబాబు నాయుడు మాదిగలకుతగిన న్యాయం చేస్తామని ప్రకటించారన్నారు. అందుకనుగుణంగా ఎమ్మెల్యే సీట్లు కూడా కేటాయించారన్నారు.ఎస్సీ వర్గీకరణ పై కూడా హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు కృషి చేస్తారని ప్రకటించారు. టిడిపి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతు పలికిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. మాదిగల హక్కుల కోసం తమ వంతుగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఏ అవసరం వచ్చినా తాము ముందు ఉంటామన్నారు. నెల్లూరు ఎంపీగా గెలిచిన తర్వాత మాదిగలతో తన సొంత విపిఆర్ కన్వర్షన్ హాల్లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తమకు మద్దతు తెలిపేందుకు పెద్ద ఎత్తున మాదిగల రావడం అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ లో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, టిడిపి నేత మాతంగి కృష్ణ, ప్రసాద్ రావు బిజెపి నేత బర్రె శ్రీనివాసులు, పలిగిరి చిన్నయ్య, సాల్మాన్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల ఉపరేఖలు మార్చిన సీఎం జగనన్న - ఆదాల

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ముఖ్యమంత్రిజగన్మోహన్రెడ్డికిఘనస్వాగతం పలికిన నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ సీపీ పేదింటి పిల్లలు పెద్ద చదువులు చదవాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి సంకల్పంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ బడులు రూపురేఖలు సమగ్రంగా మారాయని నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నాడు-నేడు ప్రోగ్రాం ద్వారా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులను తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరైనా ఉన్నారంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్న విషయాన్ని ప్రజలందరు ఆలోచించేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార నిమిత్తం నెల్లూరు నగరానికి విచ్చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం, నెల్లూరు నగరంతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. నగరంలోని వీఆర్సీ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుండి గాంధీ బొమ్మవరకు ఎన్నికల రోడ్ షో కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించారు. తండోపదండాలుగా వేలాదిమందిగా విచ్చేసిన అశేష ప్రజానికం సీఎం జగనన్నకు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసేముందుప్రారంభఉపన్యాసంను రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా అశేష జనవాహినిని ఉద్దేశించి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకి ఇచ్చే ఆస్తి ఏమైనా ఉందంటే అది ఒక్క చదువు మాత్రమే అన్న మంచి సంకల్పంతో ముఖ్యమంత్రి నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తద్వారా అనేకమంది పేదఇంటి పిల్లలు ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా చేసి డిజిటల్ విద్యా వ్యవస్థను తీసుకొచ్చిన రాష్ట్రం ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని చెప్పారు. పేదవాళ్ళకి ఆర్థిక తోడ్పాటును అందించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు రూరల్, నెల్లూరు నగరం, నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన తనను, మహమ్మద్ ఖలీల్ అహ్మద్ నువిజయసాయిరెడ్డిని ప్రజలందరూ ఈనెల 13వ తేదీన జరగనున్న సాధన ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నెల్లూరు ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం చేసే నాయకులు కావాలిగాని మోసపూరితమైన ప్రకటనలుచేసి, దొంగహామీలు ఇచ్చే చంద్రబాబు లాంటి ఊసరవెల్లి రాజకీయాలు చేసే నాయకులు వద్దని, ప్రజలు అలాంటి వారి మాటలు అసలు నమ్మవద్దని ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల జీవితాలు బాగుపడాలన్న, పేదవాళ్ల జీవితాల్లో వెలుగు నింపి ఆర్థిక తోడ్పాటు అందించిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ కావాల్సిన అవసరం చాలా ఉందని, ప్రతి వర్గానికి మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ఒక్కరిపైన ఉందని ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షో సందర్భంగా నెల్లూరు నగర పురవీధులని జనసంద్రంగా మారాయి. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్న కుమార్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అశేష ప్రజానీకం పాల్గొన్నారు.

కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపటానికి జగన్ చుట్టూ వున్న కోటరీనే కారణం - వేమిరెడ్డి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపటానికి జగన్ చుట్టూ కోటరీనే కారణమని ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కందుకూరులోని కోవూరు రోడ్డు 8వ లైన్లో పెన్షనర్లు, సీనియర్ సిటీజన్ల ఆత్మీయ సమావేశం రిటైర్డ్ ఉద్యోగి రావులకొల్లు వెంకటేశ్వర్లు(ఆర్ వి) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జరిగింది. వారి ఆహ్వానం మేరకు ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన వారంతా, నేతలతో ఆవేదనను పంచుకున్నారు.రాష్ట్రం విభజన తర్వాత చంద్రబాబు 44% ఫిట్మెంట్ ఇస్తే, జగన్ వచ్చాక 26% రివర్స్ పిఆర్సి ఇచ్చారని అన్నారు. ఇప్పటికే నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, అరియర్స్ కూడా చెల్లించలేదని చెప్పారు. టిడిపి పాలనలో ఒకటి రెండు తేదీల్లో జీతాలు, పెన్షన్లు చేతికి అందేవని... ఇప్పుడు 15 వ తేదీకి కూడా కూడా అకౌంట్లో డబ్బులు పడడం లేదని వాపోయారు. హెల్త్ కార్డు కోసం నెలకు 300 చొప్పున కట్ చేస్తున్నారని అయినప్పటికీ ఏ ఆసుపత్రిలో కూడా క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందడం లేదని బాధపడ్డారు. మళ్లీ టిడిపి ప్రభుత్వం వస్తేనే తమ కష్టాలు తీరుతాయన్న గట్టి నమ్మకంతో ఉన్నామని వారంతా తెలియజేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వంలో అభివృద్ధిలో మిమ్మల్ని అందరిని భాగస్వామ్యం చేస్తామని, మీ సూచనలు సలహాలతో ముందు కెళతామని తెలిపారు.కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపే విషయాన్ని తాను అప్పుడే వ్యతిరేకించానని, కానీ జగన్ చుట్టూ ఉండే కోటరీ, తన మాటలను పెడచెవిన పెట్టి ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గురుసమానులైన మీ అందరికీ తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ ఇబ్బంది వచ్చినా తనను కలవచ్చని ధైర్యం చెప్పారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వంలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లుకు మేలు చేసేలా చంద్రబాబు ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకున్నారని, అవన్నీ తప్పక అమలు చేస్తారని హామీ ఇచ్చారు.ముందుగా సమావేశంలో నేతలను ఘనంగా సత్కరించారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

విశాలాంధ్ర - ఉలవపాడు :కరంట్ షాక్‌తో యువకుడు మృతి చెందాడు స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రమైన ఉలవపాడుకు చెందిన నయాజ్ అనే యువకుడు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పరీక్షలు పూర్తి అవ్వడంతో ఉపాధి హామీ పనికి మరియు కరంట్ పనికి వెళ్ళి కుటుంబానికి అండగా ఉంటున్నాడు.రెండు రోజులుగా కావలిలో ఒక అపార్ట్ మెంట్‌లో కరెంట్ పనికి వెళ్లగా అక్కడ జరిగిన ప్రమాదంలో మృతి చెందినట్లు వారు తెలిపారు.

బాబు షూరిటీ వద్దు..జగనన్న పెన్షన్ ముద్దు

విశాలాంధ్ర- అనంతసాగరం: స్థానిక మండల కేంద్రంలో వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయనీయకుండా చేసిన నిమ్మగడ్డ రమేష్, చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి అవ్వా తాతలకు ఇంటివద్దకే తెచ్చి ఇస్తున్న వాలంటీర్ వ్యవస్థ పై విషం చిమ్మడంతో స్థానిక మండల సీనియర్ వైసిపి నాయకులు బత్రేడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పాల్గొన్న పెన్షన్ దారులకు మద్దతుగా బాబు రాక్షస ఆనందానికి పరాకాష్ట అని తెలిపారు.వృద్ధులకు వికలాంగులకు ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉండేదని,ప్రస్తుతం పెన్షన్ కోసం పడిగాపులు పడాల్సి వస్తుందని, సచివాలయాల చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరగలేక, ఎండ తీవ్రతం తట్టుకోలేక పడుకున్నామని పెన్షన్దారుకు వాపోయారు.కనుక జగనన్న పెన్షనే కావాలని బాబు షూరిటీ వద్దే వద్దని, వాలంటరీ వ్యవస్థ ద్వారా పెన్షన్లను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. చంద్రబాబు కుటిల రాజకీయాన్ని ఎండగడుతూ మళ్లీ మేకపాటి విక్రమ్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని, మళ్లీ జగనన్నను సీఎం గా చేసుకుంటామని ప్రతిన భూని గంట పదంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-కొండాపురం : ప్రజాగళం కూటమి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలపై కొండాపురం మండలం సత్యవోలు పంచాయతీ అగ్రహారంలో తెలుగు తమ్ముళ్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయగిరి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ , మండల కన్వీనర్ బిమామిళ్లపల్లి ఓంకారం మండల ఎన్నికల ఇంచార్జ్ కామేపల్లి సుబ్బారావు సూచనల మేరకు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బిగద్దె రామకృష్ణ ఆధ్వర్యంలో సత్యవోలు పంచాయతీ లోని సత్యవోలు అగ్రహారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తెదేపా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ కి, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి పంచాయతీ ప్రజల అమూల్యమైన ఓటు వేసి వారిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యవోలు మాజీ సర్పంచ్ గద్దె రాగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యం వేణు, మండల బీసీ సెల్ అధ్యక్షులుమద్దసాని శ్రీనివాసులు, ఐటీడీపీ బిట్ 2 అధ్యక్షులు మందపల్లి మాధవ్, వార్డు మెంబెర్ గుంటి పెద మాల్యాద్రి, గద్దె వంశీకృష్ణ, శ్రీకాంత్, సీనియర్ నాయకులు నీరుకట్టు శ్రీరాములు, మందపల్లి వెంకటేశ్వర్లు, గోరంట్ల నరసింహులు, శ్రీను, కోటేశ్వరరావు, పెద్దపాటి మాల కొండయ్య, పెద్దపాటి కృష్ణమూర్తి, అలవలపాటి నారాయణ, జడపల్లి వెంకట నరసింహం, జడపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి డేగ రామారావు, నాగేశ్వరరావు, చిలకా శ్రీను, వేణు, రామిశెట్టి రసూల్, మంచాల వెంగయ్య, పెద్దపాటి రాజేష్, నీరుకట్టు నాగార్జున, ముత్యం వంశీ, బంకా రాఘవేంద్ర, కర్రా నారాయణ, జడ మాల్యాద్రి, కోట చిన్నయ్య, జడ తిరుపతయ్య, దత్తాత్రేయ, మహేంద్ర, సత్యవోలు పంచాయతీ లోని సత్యవోలు, లింగనపాలెం అగ్రహారంలోని ముఖ్య టిడిపి నాయకులు, యువత, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

బూత్ ఇంచార్జులు, వాలంటీర్లతో సమీక్షసమావేశం

విశాలాంధ్ర-రాపూరు : ఎన్నికలు దగ్గర పడు తుండటంతో నాయకు లు విస్తృత ప్రచారం లో అయా పార్టీలు గ్రామా ల్లో ప్రచారం ముమ్మరం చెసారు. చెన్ను గార్డన్స్‌లో బూత్ ఇంచార్జీలతో వాలంటీర్లతో ఎన్నికల ప్రచా రం, ఇతర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి ఎలక్షన్ కిట్లు అంద జెసారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు చెన్ను తిరుపాల్ రెడ్డి నెతృత్వంలో మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి అద్వార్యాన,తిరుపతి పార్ల మెంట్ టిడిపిఉపా ధ్యక్షులు కొండ్లపుడి రాఘవరెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్,మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయిూద్,రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి పచ్చిగళ్ళ రత్నం,నల్లవడ్ల వేంకట రమణా రెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,రాపూరు పట్టణ అద్యక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు,మండల మహిళాధ్యక్షురాలు రమణమ్మ,మండల ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు చింత గుంట రాజా పాల్గొన్నారు.

నాయకులతో గ్రామస్థాయినేతల సయ్యాట

విశాలాంధ్ర -రాపూరు : ఎన్నికల ప్రచారంలో గ్రామాల్లో పార్టీ అభ్యర్ది తో,మండల నాయకులు ప్రచారంలో గ్రామాల్లో వున్న వైసిపి స్థానిక నాయకులు టిడిపి లోంచి వైసిపి తీర్థం పుచ్చు వుంటున్నా రన్నారు. వారికి మండల నాయకులు సమక్షంలో కండువాలు కప్పి ఆహ్వా నిస్తే, అదె గ్రామానికి చెందిన టిడిపి స్థానికులు వారినే వైఎస్ఆర్ సిపి నుండి టిడిపి లో చెరికలని మండల టిడిపి నాయ కుల సమక్షంలో టిడిపి కండు వాలు కప్పి పార్టీలోకి అహ్వానాం.ఇంతికి వారు ఏ పార్టీలో వున్నట్టని మండల ఇరువర్గ నాయకులతో కోతి కొమ్మంచ్చి అటలాడుతున్న ఓటర్లు. పంగిలిలో కోందరు చెన్ను తిరుపాల్ రెడ్డి,దందొలు వేంకటేశ్వర రెడ్డి సమక్షంలో వైసిపి నుండి టీడీపీలో చేరి టిడిపి కండువాలు కప్పుకున్నారు.వారేమరలా శనివారం వైసిపి కార్యాలయంలో మండల వైసిపి ప్రముఖులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు. మరలా వారె చెన్ను గార్డెన్స్‌లో చెన్ను,దందోలు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోని టిడిపి కండవాలలు కప్పుకొన్నారు.ఇంతికి వీరు ఏ పార్టీలో చెరినట్లు. మండల నాయకులతో ఓటర్లు కుప్పిగంతులాడుతున్నారు.

పలు పథకాల రద్దుతో అభివృద్ధికి ఆటంకం..సమతా సైనిక్ దళ్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పలు పథకాలను, గతంలో రద్దు చేయడంతో దళిత ప్రజల అభివృద్ధి కుంటూ పడిందని, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పి. మహేశ్వర రావు, కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పెద్ద బజార్ చేపల మార్కెట్ సమీపంలోని జర్నలిస్ట్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా ఎస్సీలు అభివృద్ధి బాటలో తీసుకువెళ్లే పలు సంక్షేమ పథకాలను రాష్ట్రంలో స్వార్థ రాజకీయ నాయకులు నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పలు పథకాలైన అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం, అంబేద్కర్ స్టడీ సర్కిల్ పథకం, భూమి కొనుగోలు పథకం, కులాంతర వివాహాల ప్రోత్సాహాల పథకం, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకం తదితర పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. పలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారని విమర్శలు ఉన్నాయని ఆరోపించారు. ఇటువంటి పాలనా విధానాలతో దళితులు అభివృద్ధిలో వెనకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వీటన్నింటినీ గమనిస్తున్నారని తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ నాయకులు జె.ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రామదూతస్వామి ఆశ్రమంలో స్వామిమాలల విరమణ

విశాలాంధ్ర-గుడ్లూరు : శ్రీ వేణుదత్తాత్రేయ స్వామి అభయమాల విరమణ శ్రీ సువర్ణలక్ష్మీ వ్రతదీక్ష, శ్రీ అష్టలక్ష్మీసిద్ధివ్రతదీక్ష వైభవము కార్యక్రమాలు నేడు 7 గంటల నుండి చేవూరు గ్రామం రామదూతస్వామి ఆశ్రమమునందు కార్యక్రమాలు ప్రారంభమగునన్నారు. దీక్షలు చేసిన అమ్మవార్లు, ప్రతిఒక్క భక్తుడు ఆశ్రమమునందు ప్రతిష్ఠింపబడిన శ్రీ సాక్షిగణపతికి, శ్రీ వేణుగోపాలదత్తాత్రేయస్వామివారికి, శ్రీ సువర్ణలక్ష్మీ అమ్మవారికి వారి ఆలయంలో పూజలు జరిపించుకొని యాగశాలలో హొమమును దర్శించుకొనవలయునని తెలిపారు. దీక్షలుచేయుచున్న అమ్మవార్లు పూజలో స్థాపనచేసుకున్న లక్ష్మీఅమ్మవారి కలశమును దీక్షవిరమణ రోజున తప్పక తీసుకురావాలని, 21 రోజుల అమ్మవారిదీక్షలు పట్టిన స్త్రీమూర్తులు రాణీపింక్ చీరలనుమాత్రమే ధరించి రావాలని, అష్టలక్ష్మీసిద్ధివ్రతము దీక్షచేసిన స్త్రీమూర్తులు వారికి ప్రత్యేకముగా నిర్ణయింపబడిన రంగుగలిగిన చీరలను వారికి సూచించిన ప్రత్యేకమైన చీంకట్టుతో రావాలని, మగవారు తెల్లని సాంప్రదాయ వస్త్రాలు ధరించవలెనన్నారు. యిరుముడి సమర్పించినవారు మాత్రమే అమృతభస్మకలశమును పొందగలరని రామదూత ఆశ్రమ స్వాములు తెలిపారు. భక్తులకు భోజన ప్రసాదములను ఏర్పాటు చేయడం జరిగినవని ఆశ్రమ కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఈనెల 16 నుండి గ్యాస్ ఈ కేవైసీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : ముత్తుకూరులోని ఆదిత్య ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 16వ తేదీ నుండి తిరిగి గ్యాస్ వినియోగదారుల ఈ కేవైసీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు శనివారం తెలిపారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కేవైసీ నమోదు అనగా వేలిముద్రల ధ్రువీకరణ కార్యక్రమాన్ని నిలిపివేసి తిరిగి మే 16 నుండి ఈ కార్యక్రమాన్ని చేపడతామని వారు తెలిపారు. వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు తెలిపారు.

దొరువుల పాలెంలో వైసీపీ నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని దొరువుల పాలెం పంచాయతీ ఉప సర్పంచ్ పర్రి రత్నయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆ పంచాయతీకి చెందిన 53 కుటుంబాలు టిడిపిలో చేరినట్టు ఆయన శనివారం విలేకరులకు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారం ఉన్న లేకపోయినా నిరంతరం సర్వేపల్లి అండగా ఉంటూ వారి పక్షాన అనేక పోరాటాలు చేశారన్నారు. అలాగే టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాడని, అలాగే ఎన్నికల్లో టిడిపి ప్రకటించడం మేనిఫెస్టో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించే విధంగా ఉందని అందువల్ల తాను తన సహచరులు టిడిపిలో చేరామని పరిరత్నయ్య తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో తమకు తగిన ప్రాధాన్యత కూడా ఇవ్వలేదని పంచాయతీకి వచ్చిన ఆర్థిక సంఘం నిధులను సైతం జగన్మోహన్ రెడ్డి తరలించక పోయాడని, అందువల్ల తాము పంచాయతీలో ప్రజలకు కనీస వసతులు కూడా నిధులు లేక చేయలేక పరిస్థితి ఎదుర్కొన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాను ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి సూర్యుడు మోహన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ మండల అధ్యక్షులు పలమరెడ్డి రామ్మోహన్ రెడ్డి,రవికుమార్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, బోడి స్వామి కండ్రిగ మురళి, పల్లికొండ సినయ్య, సుంకర శ్రీనివాస్ యాదవ్, బోణిగి నికి ఆనందయ్య, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

రూ.2 తో ఓటరును సవాలు చేసే ఏజెంట్

- అదే ఛాలెంజ్ ఓట్ - నకిలీ ఓటరు ఐతే శిక్ష

విశాలాంధ్ర - కొండాపురం : పోటీలో నిలిచిన అభ్యర్థులందరూ ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ తమ పోలింగ్ ఏజెంట్లను నియమించుకునే అవకాశం ఉంది. ఓటరు సరైన వ్యక్తా కాదా అని గుర్తించడం ఏజెంట్ల బాధ్యత. కొన్ని సందర్భాలలో ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి ఓటరు స్లిప్పులో ఉన్న ఓటరు నేనే అంటారు. కానీ అతను నకిలీ ఓటరు అని ఏజెంట్ అభ్యంతరం తెలుపుతారు. అలాంటప్పుడు ఓటరు గుర్తింపు పై సవాలు చేసేందుకు పోలింగ్ ఏజెంట్ కు అవకాశం ఉంటుంది. ఇందుకు ప్రిసైడింగ్ అధికారికి ఏజెంటు రూ.2 నగదు చెల్లించి అతని గుర్తింపు పై ఛాలెంజ్ చేయవచ్చు. దీనినే ఛాలెంజ్ ఓటు అంటారు. అప్పుడు ప్రిసైడింగ్ అధికారి సదరు ఓటరును బూత్ స్థాయి అధికారి, ఇరుగుపొరుగువారు, ఇతరుల సమక్షంలో విచారిస్తారు. ఓటరు తన గుర్తింపుకు సంబంధించి రుజువులు కూడా చూపాల్సి ఉంటుంది. నకిలీ ఓటరు అని తేలితే రూ.2 ను తిరిగి ఏజెంట్ కు ఇచ్చి అతనిపై ఫిర్యాదు చేసి పోలీసులకు అప్పగిస్తారు. ఒకవేళ అతను సరియైన ఓటరు అయితే అతనిని ఓటు వేయడానికి అనుమతిస్తారు. ఏజెంట్ చెల్లించిన రూ.2 ను ప్రిసైడింగ్ అధికారి ప్రభుత్వానికి జమ చేస్తారు

నిన్న తెలుగుదేశం పార్టీ.. నేడు వైఎస్ఆర్ పార్టీ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం : ఓలేటివారి పాలెం మండలం అంక భూపాలపురం నిన్న టీడీపీలో చేరిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నేడు బుర్ర నాయకత్వంలో తిరిగి వైసీపీలో చేరారు. నల్లబోతులు వెంకటేశ్వర్లు ఇరపని అంకయ్యఅంకయ్య ఇరపని బాల నారాయణ మాల్యాద్రి మాధవ విజయ రాజేషు తదితరులుమేము గత 30 సంవత్సరముల నుండి కాంగ్రెస్ వైఎస్ఆర్ కాంగ్రెస్పపార్టీకి విధేయులుగా ఉన్నామన్నారు.తెలుగుదేశం వారు మమ్మల్ని కులం మీటింగ్ ఉందని చెప్పి మమ్మల్ని మోసం చేసి కండవలు కప్పారన్నారు. తర్వాత తెలుసుకున్నామని అందువల్ల మేము కందుకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో పనిచేయటానికి నిర్ణయించుకొని మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు.

ఎస్సి కాలనీలో తెదేపాకు షాక్

విశాలాంధ్ర-ఉదయగిరి : దుత్తలూరు మండలంలోని కొత్తపేట ఎస్సీ కాలనీకి చెం దిన 40 కుటుంబాలు శని వారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తెలుగు దేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి గారి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిమ్చారు పార్టీ లొ చేరిన వారికీ తగిన ప్రాధన్యత కల్పిస్తామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి లకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు దొంతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ పి మాలకొండ రెడ్డి మురళీ కండ్లగుంట వెంకట రెడ్డి, కృష్ణా రెడ్డి, అన్నంరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, పెద వెంగయ్య,కొత్త పేట నాయకులు మర్రి జాను, నాగోతు గోవింద్, నరసింహా రావూ,తిరుపాలు నాయుడు, చిన్నా, కాకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు,పవన్ కల్యాణ్‌కు వీడ్కోలు పలికిన విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణగారు, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పలువురు ముఖ్య నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. నెల్లూరు పర్యటన విజయవంతంగా ముగిసిన అనంతరం జిల్లా నేతలతో చంద్రబాబు శనివారం ఉదయం ప్రత్యేకంగా మాటాడారు. అనంతరం వారు నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల మైదానంలో హెలి ప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ .. హెలికాప్టర్‌లో పయనమయ్యారు. హెలి ప్యాడ్ వద్ద చంద్రబాబు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు,పవన్ కళ్యాణ్ తో సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు పోటీపడ్డారు.

అరుంధతి వాడ 100 మంది యువత టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు పట్టణంలోని ఆరుందతీయ వాడలో ఎంఆర్ పిఎస్ పట్టణ అధ్యక్షులు మాతకు ప్రణయ్ నెతృత్వంలో సుమారు 100 మంది యువతతో తెలుగుదేశం పార్టీ మండల నేతలు, పెంచలకోన దెవస్థాన పాలకవర్గ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, మండల అద్యక్షులు దందొలు వేంకటేశ్వర్లు సమక్షంలో సుమారు 100 మంది యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లోనే మాదిగల ప్రాధాన్యత ఉందని, మాదిగల అభివృద్ధి సంక్షేమం తెలు గుదేశం పార్టీతోనే సాధ్యమని అందు కే తెలుగుదేశం పార్టీలోచేరుతున్నామన్నారు.వెంకటగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణను,బిజెపి అభ్యర్థి వెలక పల్లి వరప్రసాద్‌ను మాదిగలందరం ఏకమై గెలిపించుకుంటామని వారి గెలుపే మాదిగల గెలుపు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, ఎంఎంటి మధురెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోవింద రంగయ్య మాదిగ, చె న్ను పెంచల్ రెడ్డి, కూనిపోగు కన్నయ్య. ఎమ్మార్పీఎస్ కార్యకర్తల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బైక్ ర్యాలీతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన మేకపాటి అభినవ్ రెడ్డి

విశాలాంధ్ర- కొండాపురం : మండలంలోని ఆది మూర్తి పురంగ్రామాలు నుంచి కొండాపురం స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు శనివారంమేకపాటి అభినవ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీ కొనసాగింపులో బాణా సంచా పేలుళ్ల, నృత్యాల మధ్య 700బైక్ ర్యాలీ అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు మే 13న జరిగే ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలను పేద మధ్య తరగతి కుటుంబాల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిమ్మి రవీంద్ర గుడవళూరు సోషటీఆ కర్తం శ్రీనివాసరెడ్డి మాజీ మండల కన్వీనర్ చిమ్మి రాజేంద్రప్రసాద్ దార్ల గోపి బొడ్డు మాధవరెడ్డి ఇంకొల్లుదయాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

అదాని కృష్ణపట్నం పోర్టుకు ప్రతిష్టాత్మక అవార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్16వ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సదరన్ రీజియన్ 5 ఎస్ ప్రాసెస్ మెచ్యూరిటీ ఎక్సలెన్స్ అవార్డు శనివారం చెన్నైలో 2023-24 అందుకుంది.ఎంపికచేసిన పరిశ్రమలకు అవార్డులను అందజేసేందుకు చెన్నైలో సిఐఐ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈహెచ్ఎస్ ఎజిఎం వేణుగోపాలరెడ్డి, మధుసూధన్, నాగార్జున, రేవతి అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆదాయ కృష్ణపట్నం పోర్టు సీఈఓజిజె రావు మాట్లాడుతూ వ్యర్థాలను తగ్గించడం సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఉత్పాదక వ్యవస్థను రూపొందించడానికి, నిర్వహించడానికి ఐదు దశల పద్దతిని విజయ వంతంగా ఆదానికృష్ణపట్నంపోర్టుఅమలు చేసినందుకు అదాని కృష్ణపట్నం పోర్టుకు ఈ అవార్డు లభించడం హర్షనీయమన్నారు. భద్రత విషయంలో కూడ గతంలో

ఆదాని కృష్ణపట్నం పోర్టుకు అవార్డు సీఐఐ అవార్డు లభించిన విషయం ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు అదాని కృష్ణపట్నం పోర్టు పర్యావరణ పరిరక్షణ భద్రతకు పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు

ముత్తుకూరు మండలంలో వైసిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని మండలంలో పలు పంచాయతీలలో నాయకులు ఇంటింటి ప్రచార నిర్వహిస్తున్నారు. నారికేల్లపల్లి పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కాటంరెడ్డి వసంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని సర్వేపల్లి నియోజకవర్గం అందరికీ పంచిన వ్యక్తి కాకానియని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరు శివప్రసాద్, శ్రీధర్ రెడ్డి,,భాస్కర్ వెంకటరమణయ్య, కరుణాకర్, బల్లెం వెంకట రమణయ్య, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మదేవం పంచాయతీ విడిచెర్ల మెట్ట గ్రామంలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట రమణయ్య,స్థానిక నాయకులు సాయి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మస్తాన్, జిబిల్ భాష, సుబ్రమణ్యం, బషీర్ భాష తదితరులు పాల్గొన్నారు. అలాగే నెల్లూరులోని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుప్పల నాగరాజు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలపాక శ్రీనివాసులు, చెంగారెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సూపర్ సిక్స్ అబద్ధాలు :మేకపాటి అభినవ్‌రెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తన మేనిఫెస్టో ద్వారా రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ అబద్దాలు చెప్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని ఆర్లపడియ కృష్ణ పల్లి గ్రామపంచాయతీ లలో ప్రజా సంకల్ప యాత్ర జరిగింది ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 14 ఏళ్లుగా అనేక మానిఫెస్టోల ద్వారా ప్రజలను మోసం చేశారే తప్ప ఏ రోజు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చాలని తెలిపారు ఇంట్లో మంచి జరిగి ఉంటే నన్ను ఆశీర్వదించమని అడిగిన ఏకైక రాజకీయ నాయకుడు జగనన్నని ఈ సందర్భంగా అన్నారు రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరో మారు వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ప్రతి బీద బడుగు బలహీన వర్గాల పై ఉందని అన్నారు ఉదయగిరి నియోజకవర్గం నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని అన్నారు నియోజకవర్గం ప్రజలు గత 40 సంవత్సరాలుగా తమ కుటుంబాన్ని ఆదరిస్తున్నారని అదేవిధంగా ఎన్నికల్లో కూడా ఆదరించాలని ప్రజలకు విన్నవించారు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా తన తండ్రి మేకపాటి రాజగోపాల్ రెడ్డి బలపరచిందని నెల్లూరు పార్లమెంట్ వేణుంబాక విజయ్ సాయి రెడ్డిని బలపరిచిందని వారి ఇరువురి ఎన్నికల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం ఆర్లపడియ కృష్ణంపల్లి సర్పంచులు ముట్టుకుందు తిరుపతిరెడ్డి అక్కి ప్రమీల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మూల వినయ్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి జేఏసీ కన్వీనర్ కృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

సర్వేపల్లి ప్రజలకు సోమిరెడ్డి కుటుంబం అండగా ఉంటాం

గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం :సోమిరెడ్డి శృతి రెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు : సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు సోమిరెడ్డి కుటుంబం అండగా నిలుస్తుందని సోమిరెడ్డి శృతి రెడ్డి భరోసా ఇచ్చారు.శనివారం కొమ్మలపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడపగడపకు తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేస్తూ రాబోయే ఎన్నికల్లో తన మామ సోమిరెడ్డి కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం మన్నెమాల శ్రీనివాసరెడ్డి, మన్నెమాల ఆదినారాయణ రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షులు మన్నెమాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డి శృతి రెడ్డికి పూల వర్షం బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజక వర్గానికి గెలిచిన ఓడిన తన జీవితం సోమిరెడ్డి అంకితం చేశారని అన్నారు. ఈసారి మావయ్య గెలుపుకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని సూచించారు. గ్రామంలో తమ ప్రభుత్వం వచ్చాక అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. మావయ్య వెంట కొమ్మల పూడి గ్రామం ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అనంతరం పలు కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, రామ కృష్ణారెడ్డి, మస్తాన్ నాయుడు, వెందోటి భాస్కర్ రెడ్డి, దొడ్డపనేని రామానాయుడు, మధు నాయుడు, పెనమల పెంచల రెడ్డి, ఉమా మహేశ్వర రెడ్డి, కొండ్రెడ్డి రెడ్డి పెంచల రెడ్డి, కొండ్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, భక్తవాసులు రెడ్డి ఉడత హరి యాదవ్, కందల మధు, ఎంపీటీసీ మాజీ కందల పెంచలయ్య, గుమ్మ శ్రీను, బిజెపి మండలాధ్యక్షులు కృష్ణారెడ్డి, జనసేన నాయకులు ప్రసాద్, జాకీర్ టిడిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పలుకూరులో సైకిల్ హవా

ఇంటూరి సమక్షంలో టిడిపిలో చేరికలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలం పలుకూరులో సైకిల్ స్పీడ్ పెరిగింది. నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో ఈరోజు పెద్ద ఎత్తున వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈదర సింగయ్య, వెంకటరావు, వెంకటేశ్వర్లు, శ్రీధర్, షేక్ రహంతుల్లా, ఉప్పలపాటి మధు, పేముల బసవయ్య, గండి సుబ్బయ్య, చెంబేటి అంజి, పల్లపు అంకారావు, ఇంద్రకంటి మాధవరావు, వీరమల్లి చిన్న తదితరులు పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, సీనియర్ నాయకులు ఎడ్లపల్లి వెంకట నరసింహం, బొద్దులూరి కొండలరావు, ఈదర సుధాకర్, తన్నీరు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.